


సంపుటము ౮ ]  రాజమహేంద్రవరము ౧ ఫిబ్రవరి ౧౯౩౯  [ ౧౧ వ సంచిక

# నిజాము రాష్ట్రమూ - మన ఆంధ్రులున్నూ

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

౧

మన మహామహా—పత్రికాసంపాదకుల్లో కొందరికి, నిజాము రాష్ట్రంలో వున్న ఆంధ్రులంటే, ఎప్పుడో వలసపోయి అక్కడ స్థిరపడిపోయినవాళ్లని చాలా దృఢమైన అభిప్రాయం. జనసామాన్యాన్ని దారికి తీసుకురావలసిన సంపాదకుల జ్ఞానమే యీ మెట్టు మీద వున్నప్పుడిక జనసామాన్యం మాటచెప్పడానికేమి వున్నదీ ?

అయితే, నిజాము రాష్ట్రం యే ద్వీపాంతరంలోదో కాదు. అది మన ఆంధ్రదేశంలోనే వొక పెద్దభాగం. పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, కర్నూలు, బళ్లారి జిల్లాలకు ఉత్తరపు సరిహద్దే ఆరాష్ట్రం. బెజవాడ పక్కనుంచే అది రాసుకుపోయింది. మన జంగారెడ్డిగూడెం దాటితే ఆరాష్ట్రమే.

మన కింత దగ్గిరసా వుండినా నిజామురాష్ట్రాంధ్రులు మనవాళ్లే అనే జ్ఞానం మన బ్రిటిషుఆంధ్రులకు లేశమూ లేదు.

ఇక్కడ సుఖజీవితావకాశాలు కల్పించుకోలేక, అక్కడికి వెళ్లి పదవులు సంపాదించుకుని వైభవం అనుభవిస్తున్న మనవారెందరో ... రు. అయితే, వారిలో కూడా—అక్కడికి వెళ్లాకకూడా చాలామందికి నిజామాంధ్రులంటే సరియైన అభిప్రాయాలేర్పడ లేదు. ఇక్కడ మనవాళ్లను గురించి విపరీత భావా లెలా వుంటాయో నిజామాంధ్రులను గురించి అక్కడి మనవారిలో చాలామంది అభిప్రాయా లలా వుంటాయి.

ఇది చాలా అసందర్భాలకు మూలం అవుతున్నది.

ఇదిలా వుండగా—

నిజాము రాష్ట్రంలో వొక్క మన ఆంధ్రులే కాక, ఏమాత్రమో మహారాష్ట్రులూ, కన్నడులూ కూడా వున్నారు; కాని బ్రిటిషిండియాలో వున్న మహారాష్ట్రులూ కన్నడులూ మనలాగ కాక అక్కడి మహారాష్ట్రులనూ, కన్నడులనూ తమవారిగానే భావించుకుంటారు. వారిని చాలా గౌరవంగా చూస్తారు. కష్ట సుఖాలలో వారిని అనుకుంటారు. వారి కేమయినా రాజకీయపు ఇబ్బందులు కలిగితే తాము హిందూదేశం అంతటా గోల పుట్టించే స్తారు.

వారిని చూసేనా మనవారు ఆసుగుణాలు అలవర్చుకోవడంలేదు.

తమ రక్తంలో రక్తమూ, కండలో కండా, జీవంలో జీవమూ అయిన నిజామాంధ్రులను గురించి యిలాగ అసందర్భంగా ప్రవర్తిస్తూ వుండిన్నీ మన బ్రిటిషుఆంధ్రులు గుజరాతీలా హిందూస్థానీలా శ్రేయస్సును సాధిస్తూ వున్న అఖిలభారత జాతీయత అంటే మాత్రం వుక్కిరిబిక్కిరి అయిపోతూ వుంటారు.

ఇది ఆంధ్రజాతి దౌర్భాగ్యస్థితికి గొప్పనిదర్శనం.

ఈ అజ్ఞానం పోనంతకాలమూ మన గతి అధోగతే.

ఇక నిజాము రాష్ట్రమూ—అందలి ఆంధ్రులూ వున్న స్థితిగతులు చెబుతాను.

మన విజాయనగరసామ్రాజ్యం కూలిపోయిన తరవాత తెనుగు దేశం అంతా గోలకొండ నవాబుల చేతిలో పడిపోయింది.

అక్కన్న, మాదన్న, భద్రాచలరామదాసుగార్లతో అవినాభావం గల తానీషాను జయించి డిల్లీచక్రవర్తిఅయిన ఔరంగజేబు ఈరాజ్యం ఆక్రమించుకుని ఇక్కడ అసఫ్‌జా అనే వీరుణ్ణి తన సుబేదారుగా నియమించాడు. అయితే చక్రవర్తి చనిపోయిన వెంటనే అసఫ్‌జా డిల్లీపాదుషాను ధిక్కరించి స్వతంత్రుడైనాడు.

ఇతనికి నిజాముల్ ముల్కు అని బిరుదు. ఇందులోవున్న నిజాము శబ్దమే తరువాతి హైదరాబాదు నవాబులకు బిరుదయింది.

ఈ అసఫ్‌జా నిజాముల్ ముల్కు ౧౭౪౮ లో చనిపోయాడు. తరవాత అతని సంతతివారు క్రమంగా సలబత్ జంగు, నిజామలీ ఖాన్, సికందరుజా, నాసిరుద్దౌలా, అఫజలుద్దౌలా, మీర్ మహబూ బలీఖాన్ అనేవారు ఈ రాష్ట్రం పాలించారు.

మీర్ మహబూ బలీఖాన్ ప్రభువు ౧౯౧౧ అగష్టు ౨౯ తేదీని చనిపోగా వారి పెద్దకుమారులైన సర్. మీర్. ఉస్మానలీఖాన్ బహద్దరువారు గద్దె యెక్కారు. బిరుదావళితో కలిసి ప్రస్తుత నవాబుగారి పేరు, "లెఫ్టినెంటుజనరల్, హిజ్ ఎక్జాల్టెడ్ హైనస్, అసఫ్‌జా: ముజప్ఫరుల్ ముల్కు వల్ ముమాలిక్ నిజాముల్ ముల్కు నిజాముద్దౌలా నవాబ్ సర్. మీర్ ఉస్మాన్ అలీఖాన్ బహద్దర్ ఫతేజంగ్ ఫెయిత్ ఫుల్ అలై జి. సి. ఎస్. ఐ., జి. బి. ఇ. నిజాం హైదరాబాదు"

వీరికి ఇవి గాక, ఉర్దూలో "అలాహాజరత్ బందగానే అలీ ముతాలీ జిల్లల్లా ఫుర్ నూర్ సుల్తానుల్ ఉలూం ఖైసరే దక్కన్" అనిమరి కొన్ని బిరుదులున్నూ వున్నవి.

ఈ సర్. ఉస్మానలీఖాన్ బహద్దరువారి యేలుబడిలో వున్న నిజాము రాష్ట్రం హిందూదేశంలో వున్న స్వదేశసంస్థానాలు అన్నిటికీ పెద్దదీ మొదటిదీని.

## పెద్దసంస్థానాల వరస

౧. నిజాము రాష్ట్రం (హైద్రాబాదు స్టేటు)
వైశాల్యం ౮౨౬౯౮ చదరపు మైళ్లు.
సాలీనాఆదాయం—౮,౧౭,౬౨,౦౦౦
జనసంఖ్య—౧,౪౪,౩౬,౧౪౮
ఫిరంగులగౌరవం—౨౧

౨. మైసూరు రాష్ట్రం
వైశాల్యం—౨౯౪౭౫ చదరపు మైళ్ళు
సాలీనాఆదాయం—౩,౫౧,౬౧,౮౦౦
జనసంఖ్య—౬౫,౫౭,౮౭౧
ఫిరంగుల గౌరవం—౨౧

౩. కాశ్మీర (జమ్ము) రాష్ట్రం
వైశాల్యం—౮౫,౮౮౫
సాలీనాఆదాయం—౨,౩౦,౫౫,౦౦౦
జనసంఖ్య—౩౬,౪౬,౨౪౩
ఫిరంగులగౌరవం—౨౧

౪. బరోడారాష్ట్రం
వైశాల్యం—౮౧౬౪ చదరపుమైళ్ళు
సాలీనాఆదాయం—౨,౬౦,౦౯,౦౦౦
జనసంఖ్య—౨౪,౪౩,౦౦౭
ఫిరంగులగౌరవం—౨౧

౫. గ్వాలియర్ రాష్ట్రం
వైశాల్యం—౨౬౩౬౭ చదరపుమైళ్ళు
సాలీనాఆదాయం—౨,౪౧,౭౯,౦౦౦
జనసంఖ్య—౩౫,౨౩,౦౭౦
ఫిరంగులగౌరవం—౨౧

౬. తిరువాన్కూరు రాష్ట్రం
వైశాల్యం—౭౬౨౫ చదరపుమైళ్ళు
సాలీనాఆదాయం—౨,౪౧,౩౬,౦౦౦
జనసంఖ్య—౫౦,౯౫,౯౭౩
ఫిరంగులగౌరవం—౧౯

౭. పటియాలారాష్ట్రం
వైశాల్యం—౫౯౪౨ చదరపుమైళ్లు
సాలీనాఆదాయం—౧,౪౫,౦౦,౦౦౦
జనసంఖ్య—౧౬,౨౫,౫౨౦
ఫిరంగులగౌరవం—౧౭

౮. జోద్పూరు రాష్ట్రం
వైశాల్యం—౩౫౦౧౬ చదరపుమైళ్ళు
సాలీనాఆదాయం—౧,౪౦,౧౧,౦౦౦
జనసంఖ్య—౨౧,౨౫,౯౮౨
ఫిరంగులగౌరవం—౧౭

౯. ఇందూరు రాష్ట్రం
వైశాల్యం—౯౯౦౨ చదరపుమైళ్ళు
సాలీనాఆదాయం—౧,౨౪,౨౧,౦౦౦
జనసంఖ్య—౧౩,౨౫,౦౮౯
ఫిరంగులగౌరవం—౧౯

౧౦. బికానేర్ రాష్ట్రం
వైశాల్యం—౨౩౩౧౭ చదరపుమైళ్ళు
సాలీనాఆదాయం—౧,౨౧.౬౬,౦౦౦
జనసంఖ్య—౯,౩౬,౨౧౮
ఫిరంగుల గౌరవం—౧౭

౧౧. జైపూరు రాష్ట్రం
వైశాల్యం—౧౫౫౭౯ చదరపుమైళ్ళు
సాలీనాఆదాయం—౧,౨౦,౦౦,౦౦౦
జనసంఖ్య—౨౬,౩౧,౭౭౫
ఫిరంగులగౌరవం—౧౭

తక్కినసంస్థానాలన్నీ ౧ కోటికి లోపు ఆదాయం కలవి.

నిజామురాష్ట్రం భాషా ప్రయుక్తం కాదు. బ్రిటిష్ఇండియా రాష్ట్రాలలాగే—ముఖ్యంగా మన చెన్న రాష్ట్రంలాగే అది పంచ కోలకషాయమై వున్నది. చెన్న రాష్ట్రంలో ఆంధ్ర, తమిళ, కన్నడ, మళయాళీ భాషాభూభాగాలు నాలు గుండగా, మన నిజామురాష్ట్రం

లో ఆంధ్ర మహారాష్ట్ర, కన్నడభాషాభూభాగాలు మూడున్నవి; కాని వ్యవహారంలో మట్టుకి యిది రెండుభాషాభూభాగాలుగా మాత్రమే విభక్తమై వున్నది. అవి,

| | |
|---|---|
| ౧. తెలంగాణా | ౨. మరాట్వాడీ |
| ౪౧, ౫౦౨ చదరపు మైళ్లు | ౪౧, ౧౯౬ చదరపుమైళ్లు |

నిజామురాష్ట్రం మొత్తం వైశాల్యం ౮౨,౬౯౮ చదరపు మైళ్లు. కన్నడభూభాగం మరాట్వాడీలో చేరి వున్నది.

మరాట్వాడీకంటె తెలంగాణా వైశాల్యంలోనూ పెద్దదే; కాని జనసంఖ్యలో చాలా పెద్దది.

మరాట్వాడీలో పర్వతపంక్తు లెక్కువ. వ్యవసాయాని కనువైన చదునుభూములే గాక నీటివనరులు గూడా అక్కడ చాలా తక్కువ. తెలంగాణాలో వున్నట్లు, మేఘాలను ఆకర్షించగలిగే సాంద్రారణ్యాలు కూడా అక్కడలేవు.

స్వాభావికాలైన అలాంటి అసౌకర్యాలు లేకపోవడంవల్ల, తెలంగాణా, తృణకాష్ఠజలసమృద్ధమై వాసయోగ్యమై, తద్వారా జనాకీర్ణమయి వున్నది.

నిజాము రాష్ట్రంలో, సగటున, చదరపు మైలుకి ౧౭౫ మంది జనులు నివసిస్తున్నారు. విడమర్చి చూస్తే, యిది మరాట్వాడీలో ౧౭౦ గానూ, తెలంగాణాలో ౧౮౦ గానూ వుంది.

జిల్లాలన్నిటిలోనూ వైశాల్యంలో వరంగల్లు పెద్దది. అతరాఫ్ బల్దా చిన్నది. జనుల వొత్తిడి ఆదిలాబాదు జిల్లాలో తక్కువ. మెదకుజిల్లాలో హెచ్చు.

జనాభాలెక్కలు తయారుచెయ్యడానికి హైదరాబాదునగరం ప్రత్యేకంగా ఒక జిల్లాగా ఏర్పరచబడినది. దాని వైశాల్యం ౫౩. ౫౭ చదరపు మైళ్లు. ఆనగరంలో చదరపు మైలు ౧ కి ౮౮౧౯ మంది చొప్పున జనులు నివసిస్తున్నారు.

తెలంగాణా వైశాల్యం ౪౧, ౫౦౨ చదరపు మైళ్లని పైని చూపించి వున్నాను. ఈలెక్కను బట్టి చూస్తే దీని వైశాల్యం మరాట్వాడీవైశాల్యం కంటే ౩౦౬ మైళ్లెక్కువ వున్నది. ఇక జిల్లాలను బట్టి చూస్తే రాష్ట్రం మొత్తం ౧౬ జిల్లాలలోనూ ౮ పైచిలుకు తెనుగు జిల్లాలు. వాటి వివరం.

౧. మహబూబునగరం జిల్లా.

దీనిని పూర్వం పాలమూరుజిల్లా అని వ్యవహరిస్తూ వుండేవారు.

౨. నల్లగొండజిల్లా

౩. కరీం నగరు జిల్లా.

దీనిని పూర్వం ఎల్గందల్ జిల్లా అని వ్యవహరించేవారు.

౪. మెదకుజిల్లా.

౫. నిజామాబాదుజిల్లా.

దీనిని పూర్వం ఇందూరుజిల్లా అని పిలిచేవారు.

౬. అతరాఫ్‌బల్దాజిల్లా.

"బల్దా" అంటే హైదరాబాదునగరానికి మారుపేరు. "అత్రాఫ్" అంటే చుట్టుపట్టులు. హైదరాబాదు చుట్టుపట్టులు ఒక జిల్లాగా ప్రత్యేకించి శ్రీ నిజాంప్రభువు సొంత ఖర్చులనిమిత్తం ప్రత్యేకించి వారి కిచ్చివేసినారు. దీనివల్ల సాలీనా ౫౦ లక్షల రూపాయల ఆదాయం వస్తున్నది. ఇదిగాక ప్రభువు ఖర్చులనిమిత్తం రాష్ట్రాదాయంలోనుంచి మరో ౫౦ లక్షల రూపాయలు కూడా సాలీనా యిస్తున్నారు.

౭. వరంగల్లు. (ఓరుగల్లు) జిల్లా.

౮. బాగాత్ జిల్లా.

పదిపన్నెం డేళ్లకిందట యిది కొత్తగా సృష్టించబడ్డది.

౯. ఆదిల్లాబాదుజిల్లా.

ఈ జిల్లాలో మొత్తం తాలూకాలు ౧౦. అందులో నాలు గైదు తెనుగు తాలూకాలు.

ఇవి కాక, రాయచూరు జిల్లాలోని అలంపూరు తాలూకాయున్ను, గుల్బర్గాజిల్లాలోని "కోడంగల్" తాలూకాయున్ను పూర్తిగా తెనుగుతాలూకాలు.

ఇవి కాక, యీ రాష్ట్రంలో యీ కింది సంస్థానాలు తెనుగు వారివి.

౧. గద్వాల.

రాయచూరుజిల్లాలో వున్నది. సాలీనా ఆదాయం.

| | |
|---|---|
| | ౩,౭౯,౨౪౭ రూపాయలు. |
| ౨. వనపర్తి | ౫,౩౪,౧౨౯ రూపాయలు. |
| ౩. ఆత్మకూరు | ౩,౩౦,౩౦౧ రూపాయలు. |
| ౪. గోపాలపేట | ౭౩,౪౭౭ రూపాయలు. |
| ౫. జటప్రోలు | ౧,౪౭,౨౨౫ రూపాయలు. |

ఇవి నాలుగూ మహబూబునగరం జిల్లాలోవి.

| | |
|---|---|
| ౬. దోమకొండ | ౭౭,౩౩౦ రూపాయలు. |
| ౭. సీర్నపల్లి | ౪౧,౦౦౫ రూపాయలు. |

ఇవి రెండూ నిజామాబాదుజిల్లాలోవి.

| | |
|---|---|
| ౮. పాపన్నపేట | ౫౩,౦౭౫ రూపాయలు. |

ఇది మెదకుజిల్లాలోది.

ఆ సంస్థానాలవారు తమకు వచ్చే భూమిపన్ను మాత్రమే చూపించారు. అబ్కారీ, అడవులు, మొదలైన వాటివల్ల వచ్చే ఆదాయం చూపించలేదు. అంచేత ఈ తెనుగు సంస్థానాల ఆదాయం తక్కువగా కనబడుతున్నది కాని యివి పెద్దవాటిలోనే చేరి వున్నవి.

నిజాంరాష్ట్రంలో వున్న సంస్థానాలలో ౧ లక్ష మైబడిన ఆదాయం గల సంస్థానాలవారికి సివిల్, క్రిమినల్ అధికారా లున్నవి.

మొత్తం నిజాంరాష్ట్రంలో వున్న జాగీర్లు—అంటే సంస్థానాలు ౧౧౬౩.

వాటి వివరాలు

| సాలీనా ఆదాయం | | | | హిందువులవి | ముస్లిములవి |
|---|---|---|---|---|---|
| రు ౧౦ మొదలు | | ౫౦ వరకు | | ౧౦౦ | ౪౨ |
| ౫౦ | ,, | ౧౦౦ | ,, | ౧౦౯ | ౪౨ |
| ౧౦౦ | ,, | ౩౦౦ | ,, | ౨౪౧ | ౧౬౧ |
| ౩౦౦ | ,, | ౫౦౦ | ,, | ౬౫ | ౭౨ |
| ౫౦౦ | ,, | ౬౦౦ | ,, | ౨౫ | ౨.౨ |
| ౬౦౦౦ | ,, | ౧౦౦౦౦ | ,, | ౨౯ | ౭౨ |
| ౧౦౦౦౦ | ,, | ౧౨౦౦౦ | ,, | ౧౦ | ౨౩ |
| ౧౨౦౦౦ | ,, | ౧౫౦౦౦ | ,, | ౨౦ | ౨౪ |
| ౧౫౦౦౦ | ,, | ౫౦౦౦౦ | ,, | ౨౦ | ౫౯ |
| ౫౦౦౦౦ | ,, | ౧ లక్ష | ,, | ౬ | ౫ |
| ౧ లక్షపైని వచ్చేవి | | | | ౭ | ౧౨ |

ఒక సంస్థానం ఆదాయం ౧౨౦౦౦. అది యీ వృథమజాతులకూ సంబంధించనివారిది.

## జ న సం ఖ్య

ఈ వ్యాసంలో చూపించబడ్డ జనసంఖ్య అంతా ౧౯౩౧ జనాభా లెక్కల ననుసరించి చూపబడ్డది.

వెనకచూపిన సంస్థానాల వివరాలనుబట్టి స్వదేశ సంస్థానా లన్నిటిలోనూ నిజామురాష్ట్రం పెద్దది; కాని బ్రిటిషిండియా రాష్ట్రాల కన్నిటికీ అది చిన్నది. వాటివివరాలు:

| రాష్ట్రం | మొత్తం జనసంఖ్య |
|---|---|
| ౧ హిందూదేశం | ౩౫,౨౮,౩౭,౭౭౮ |
| ౨ బెంగాలు | ౫,౦౧,౧౪,౦౦౨ |
| ౩ సంయుక్తపరగణాలు | ౪,౮౪,౦౮,౭౬౩ |
| ౪ మద్రాసు | ౪,౬౭,౪౦,౧౦౭ |
| ౫ బీహారు_ఒరిస్సా | ౩,౭౬,౬౭,౧౪౬ |
| ౬ పంజాబు | ౨,౩౫,౮౦,౮౫౨ |
| ౭ బొంబాయి | ౨,౧౯,౩౦,౬౦౧ |
| ౮ మధ్యపరగణాలు_బేరారు | ౧,౫౫,౦౭,౭౨౩ |
| ౯ నిజామురాష్ట్రం | ౧,౪౪,౩౬,౧౪౮ |

మతముల ననుసరించి నిజాంరాష్ట్ర వివరాలు

౧. హిందువులు

| | | |
|---|---|---|
| సవర్ణులు | ౯౬,౯౯,౬౧౫ | మొత్తం ౧,౨౧,౭౬,౭౨౭ |
| అవర్ణులు | ౨౪,౭౩,౨౩౦ | |
| ఆర్యసామాజికులు | ౩,౭౦౦ | |
| బ్రహ్మసామాజికులు | ౧౮౨ | |

| | |
|---|---|
| ౨. ముస్లిములు | ౧౫,౩౪,౬౬౬ |
| ౩. అడవిజాతులు | ౫,౪౪,౭౮౯ |
| ౪. క్రిస్టియనులు | ౧,౫౧,౩౮౨ |
| ౫. జైనులు | ౨౧,౫౪౩ |
| ౬. సిక్కులు | ౫,౧౭౮ |
| ౭. పార్సీలు | ౧,౭౮౪ |
| ౮. బౌద్ధులు | ౫౨ |
| ౯. యూదులు | ౨౭ |

భాషల ననుసరించి నిజాంరాష్ట్ర జనసంఖ్య

| భాష. | జనసంఖ్య. |
|---|---|
| ౧. తెనుగుమాట్లాడేవారు | ౬౯,౭౨,౫౩౪ |
| ౨. మహారాష్ట్రం | ౩౭ ౮౬,౮౩౮ |
| ౩. కన్నడం | ౧౬,౨౦,౦౯౪ |
| ౪. ఉరుదు | ౧౫,౦౭,౨౭౨ |
| ౫. లంబాడీ (బంజారీ) | ౨,౧౪,౬౧౭ |
| ౬. గోండీ | ౭౬,౦౮౭ |
| ౭. రాజస్థానీ | ౫౬,౨౫౧ |
| ౮. గుజరాతీ | ౩౩,౯౧౫ |
| ౯. కొరుకల | ౩౧,౯౭౪ |
| ౧౦. అరవము | ౨౯,౦౫౦ |
| ౧౧. ఇంగ్లీషు | ౧౩,౮౧౯ |
| ౧౨. భిల్లీ | ౯,౬౧౯ |
| ౧౩. పార్శీ | ౬,౬౫౯ |
| ౧౪. పంజాబీ | ౪,౫౬౦ |
| ౧౫. అరబ్బీ | ౩,౧౩౨ |
| ౧౬. ఇతరాలు | ౬౯,౬౮౭ |

ఇలాగ నిజాంరాష్ట్రంలో ఒక్క తెనుగువారు ౭౦ లక్ష లుండగా తక్కిన ౧౫ భాషలవారూ కలిసి ౭౪ లక్ష లున్నారు. దీనిని బట్టి నిజాంరాష్ట్రంలో ప్రధానదేశభాష తెనుగు అని స్పష్టపడుతున్నది.

## రా జ ధా ని

ఇక రాజధాని విషయం. నిజాంరాష్ట్రరాజధాని హైదరాబాదునగరం. దీని వైశాల్యం ౫౩.౫౭ చదరపుమైళ్ళు.

బ్రిటిషు ఆంధ్రరాష్ట్రంలో పెద్దనగరా లెన్నో వున్నవి, కాని ౭౦ వేలకు పైబడిన సంఖ్య కలది వొక్కటీ లేదు. మన కిలోటు తీర్చేది వొక్క హైదరాబాదు నగరం మాత్రమే కనపడు తున్నది. దీని జనసంఖ్య ౪,౬౬,౮౯౪.

దీన్ని బట్టి చూస్తే ఆంధ్రదేశాని కంతకీ యీనగరం మొదటిది. హిందూదేశానికి నాల్గోది. బ్రిటిషుసామ్రాజ్యాని కారోది. ప్రపంచకానికి యిరవై మూడోది. ౧౯౨౧ లో దీని వైశాల్యం ౫౦.౯౮ చదరపుమైళ్లు మాత్రమే వుండేది. అప్పుడు జనసంఖ్య ౪,౦౪,౧౮౭ మాత్రమే వుండేది.

### హైదరాబాదు జనసంఖ్య వివరాలు
### మతముల ప్రకారం

| | |
|---|---|
| ౧. హిందువులు | ౨,౫౨,౫౭౭ |
| ౨. మస్లిములు | ౧,౯౨,౩౪౩ |
| ౩. క్రిస్టియనులు | ౧౬,౧౨౩ |
| ౪. అవవిజాతులవారు | ౩,౩౮౧ |
| ౫. పార్సీలు | ౧,౦౯౨ |
| ౬. సిక్కులు | ౧,౧౧౨ |
| ౭. జైనులు | ౩౧౨ |
| ౮. యూదులు | ౨౭ |
| ౯. చిల్లరజాతులవారు | ౩.. |

హైదరాబాదు మొత్తం జనసంఖ్య ౪,౬౬,౮౯౪ లోను మన తెనుగువారు ౧,౭౩,౩౫౭. అంటే మూడు భాగాల్లో ఒక భాగం కంటే హెచ్చు.

తెనుగు మాట్లాడేవారు మొత్తం ౧౭ జిల్లాలలోను వ్యాపించి వున్నారు; గాని ఒక్క తెలంగాణాలో మాత్రమే లేరు.

### జిల్లాలలో తెనుగువారు.

| జిల్లా. | మొత్తం జనసంఖ్య. | తెనుగువారు. |
|---|---|---|
| ౧. హైదరాబాదు | ౪,౬౬,౮౯౪ | ౧,౭౩,౫౭౭ |
| ౨. అతరాఫ్‌బల్దా | ౪,౯౯,౬౬౧ | ౩,౯౭,౬౧౨ |
| ౩. వరంగల్లు | ౧౧,౧౭,౬౯౩ | ౯,౪౯,౪౮౮ |
| ౪. కరీంనగరం | ౧౨,౪౧,౪౦౫ | ౧౧,౬౮,౦౬౨ |
| ౫. ఆదిలాబాదు | ౭,౬౨,౦౩౦ | ౪,౬౩,౫౫౮ |
| ౬. మెదకు | ౭,౩౮,౬౬౫ | ౬,౩౯,౩౫౦ |
| ౭. నిజామాబాదు | ౬,౨౩,౨౨౫ | ౫,౪౫,౧౮౮ |
| ౮. మహబూబునగరం | ౯,౭౧,౬౧౬ | ౮,౨౧,౯౦౨ |
| ౯. నల్లగొండ | ౧౧,౩౩,౪౦౯ | ౧౦,౨౯,౫౦౬ |
| ౧౦. ఔరంగాబాదు | ౯,౪౪,౭౯౩ | ౧౬,౪౫౨ |
| ౧౧. బీడు | ౬,౩౩,౬౯౦ | ౪,౬౦౯ |
| ౧౨. నాందేడు | ౭,౨౨,౦౮౧ | ౧,౨౦,౪౭౭ |
| ౧౩. పర్భని | ౮,౫౩,౭౬౦ | ౧౩,౮౫౦ |
| ౧౪. గుల్బర్గా | ౧౨,౨౫,౦౦౮ | ౨,౩౯,౭౯౬ |
| ౧౫. ఉస్మానాబాదు | ౬,౯౧,౦౬౮ | ౧౭,౯౯౪ |
| ౧౬. రాయచూరు | ౯,౩౭,౫౩౫ | ౨,౩౭,౫౫౩ |
| ౧౭. బీదరు | ౮,౭౩,౬౧౫ | ౧,౩౩,౭౮౦ |

పాఠకుల ఉపయోగం కోసం బ్రిటిషు ఆంధ్రుల సంఖ్యలు కూడా యీక్రింద జిల్లాలవారీగా చూపుతున్నాను.

### మద్రాసు ప్రెసిడెన్సీలో

| జిల్లా. | మొత్తం జనసంఖ్య. | తెనుగువారు. |
|---|---|---|
| ౧. గంజాం | ౨౪,౧౧,౬౧౯ | ౮,౯౭,౩౭౮ |
| ౨. విశాఖపట్నం | ౩౬,౦౭,౯౪౮ | ౨౫,౦౯,౫౩౫ |
| ౩. తూర్పుగోదావరి | ౧౯,౨౦,౫౮౨ | ౧౮,౩౩,౧౦౯ |
| ౪. పశ్చిమగోదావరి | ౧౨,౨౩,౦౫౬ | ౧౧,౯౫,౨౯౬ |
| ౫. కృష్ణా | ౧౨,౫౪,౨౦౮ | ౧౧,౮౪,౨౪౬ |
| ౬. గుంటూరు | ౨౦,౩౫,౬౬౦ | ౧౮,౭౭,౧౪౪ |
| ౭. నెల్లూరు | ౧౪,౮౬,౨౨౨ | ౧౩,౬౩,౫౭౮ |
| ౮. కడప | ౯,౪౯,౩౯౩ | ౮,౩౬,౧౨౪ |
| ౯. కర్నూలు | ౧౦,౨౪,౯౩౧ | ౮,౭౪,౮౭౮ |
| ౧౦. బళ్ళారి | ౯,౬౯,౭౭౪ | ౩,౦౫,౭౭౫ |
| ౧౧. అనంతపురం | ౧౦,౫౦,౪౧౧ | ౮,౩౭,౨౬౭ |
| ౧౨. మద్రాసు | ౬,౪౭,౨౩౦ | ౧,౨౪,౬౪౯ |
| ౧౩. చెంగల్పట్టు | | ౩,౧౯,౯౪౬ |
| ౧౪. చిత్తూరు | | ౧౦,౬౨,౫౨౯ |
| ౧౫. ఉత్తరఆర్కాటు | | ౩,౧౭,౭౬౫ |
| ౧౬. సేలం | | ౪,౧౬,౨౨౪ |
| ౧౭. కోయంబత్తూరు | | ౫,౨౯,౬౪౦ |
| ౧౮. దక్షిణఆర్కాటు | | ౧,౮౪,౩౩౪ |
| ౧౯. తంజావూరు | | ౬౮,౪౨౯ |
| ౨౦. తిరుచునాపల్లి | | ౨,౧౫,౪౬౦ |
| ౨౧. మధుర | | ౩,౮౩,౬౮౯ |
| ౨౨. రామ్నాడు | | ౧,౯౭,౦౧౯ |
| ౨౩. తిరునల్వేలి | | ౧,౭౬,౯౬౦ |
| ౨౪. నీలగిరి | | ౯,౪౮౨ |
| ౨౫. మలబారు | | ౧౬,౩౩౦ |
| ౨౬. దక్షిణకనరా | | ౧,౦౨౫ |
| ౨౭. పుదుకోట స్టేటు | | ౧౨,౨౫౦ |
| ౨౮. బంగనపల్లి స్టేటు | | ౭౦,౩౫౨ |
| ౨౯. సొండూరు స్టేటు | | ౨,౪౮౫ |
| మద్రాసుప్రెసిడెన్సీ మొత్తంమీద ఆంధ్రులు | | ౧,౭౭,౩౮,౦౨౪ |

ఇందులో మద్రాసు అంకెలు తప్పని బలమైన ప్రవాదం వున్నది. గతజనాభాకాలంలో ఆంధ్రేతర్లు మద్రాసులో ఆంధ్రుల సంఖ్యను ప్రయత్నం పూర్వకంగా తగ్గించి చూపించారనడానికి బలమైన అనుమానాలున్నవి.

ఈఅంకెలే స్థిరమయినా మొత్తం ప్రెసిడెన్సీలో మన ఆంధ్రులు సగం కంటే తక్కువా, మూడోవంతు కంటే యెక్కువా వున్నారు. ఇక హిందూదేశం మొత్తంమీద మన ఆంధ్రులు—

| | |
|---|---|
| ౧. మద్రాసుప్రెసిడెన్సీ | ౧,౭౭,౩౮,౦౨౪ |
| ౨. నిజామురాష్ట్రం | ౬౯,౭౨,౫౩[illegible] |
| ౩. మైసూరురాష్ట్రం | ౧౦,౩౦,౯౫౬ |
| ౪. బర్మా | ౧,౬౦,౬౪౦ |
| ౫. బొంబాయి | ౧,౪౯,౮౦౭ |
| ౬. మధ్యరాష్ట్రాలు—బీరారు | ౧,౩౦,౩౯౩ |

| | |
|---|---|
| ౭. మద్రాసు స్టేట్సు ఏజన్సీ | ౬౭,౦౮౪ |
| ౮. బెంగాలు | ౩౧,౨౦౬ |
| ౯. అస్సాము | ౩౦,౭౭౬ |
| ౧౦. బీహారు-ఒరిస్సా | ౨౨,౧౦౭ |
| ౧౧. బొంబాయిస్టేట్సు | ౧,౨౯౭౭ |
| ౧౨. మధ్యరాష్ట్రీలస్టేట్సు | ౧,౨౦౩౭ |
| ౧౩. బీహారు-ఒరిస్సాస్టేట్సు | ౭,౪౦౫ |
| ౧౪. కూర్గు | ౨,౬౬౮ |
| ౧౫. బెంగాలుస్టేట్సు | ౧,౯౧౯ |
| ౧౬. సెంట్రల్ ఇండియా ఏజన్సీ | ౮౪౭ |
| ౧౭. ఆగ్రా - అయోధ్యపరగణాలు | ౬౪౦ |
| ౧౮. అండమానునికోబార్సు | ౪౩౫ |
| ౧౯. బరోడాస్టేటు | ౩౬౨ |
| ౨౦. పశ్చిమోత్తరపరగణాలు | ౧౫౮ |
| ౨౧. ఢిల్లీ | ౧౨౬ |
| ౨౨. పంజాబు | ౧౨౪ |
| ౨౩. అజ్మీరు - మార్వారా | ౧౧౪ |
| ౨౪. రాజపుతానా ఏజన్సీ | ౧౦౭ |
| ౨౫. పశ్చిమోత్తరపరగణాల ఏజన్సీ | ౧౦౬ |
| ౨౬. వెస్టరన్ ఇండియాస్టేట్సు ఏజన్సీ | ౭౭ |
| ౨౭. గ్వాలియర్ స్టేటు | ౭౦ |
| ౨౮. బలూచిస్థాన్ | ౪౨ |
| ౨౯. అస్సాంస్టేట్సు | ౧౦ |
| ౩౦. జమ్ముకాశ్మీరంస్టేట్సు | ౬ |
| హిందూదేశం మొత్తంమీద ఆంధ్రులు | ౨,౬౩,౭౩,౭౨౭ |

ఇందులో బర్మా ఆంధ్రుల సంఖ్యమాత్రం చూపించబడ్డది. ఇంగ్లాండు, ఫ్రాన్సు, నేటాలు వగైరా దూరదేశాలలోనే కాక సింహళం, అఫ్ఘనిస్తాన్, జపాన్, చీనా మొదలైన సరిహద్దు ప్రదేశాల్లో కూడా మన ఆంధ్రు లెందరో వున్నారు. వారి సంఖ్యలు ప్రస్తుతం లభించలేదు. అవి మరోమాటు ప్రకటిస్తాను.

ఈనిజాంరాష్ట్రంలోకి ఇతరప్రదేశాలవా గనేకులు వచ్చి చేరుతున్నారు. ఇక్కడనుండి యితరప్రదేశాలకున్ను కొందరు వెళుతున్నారు.

ఆ వివరం.

| ఇతరప్రదేశాల | నుండి వచ్చినవారు | కు వెళ్ళినవారు |
|---|---|---|
| ౧. మద్రాసుప్రెసిడెన్సీ | ౧,౩౨,౯౫౨ | ౫౮,౪౭౬ |
| ౨. బొంబాయిప్రెసిడెన్సీ | ౬౮,౦౫౮ | ౧,౭౦,౦౭౬ |
| ౩. మధ్యపరగణాలు - బీరారు | ౧౪,౨౮౯ | ౯౧,౦౬౫ |
| ౪. సంయుక్తపరగణాలు | ౮౦౩౮ | ౩,౭౫౨ |
| ౫. రాజపుత్రస్థానం | ౬,౬౦౮ | ౨౦౦ |
| ౬. పంజాబు | ౩,౭౩౧ | ౭౯౭ |
| ౭. మైసూరు | ౨,౮౬౯ | ౪,౨౨౪ |
| ౮. అజమీరు - మార్వారా | ౧,౫౨౫ | ౪౫౦ |

మనుష్యుల సగటుజీవితం.

| | పురుషులు (సంవత్సరాలు) | స్త్రీలు (సంవత్సరాలు) |
|---|---|---|
| తెలంగానాలో | ౨౪.౨ | ౨౩.౩ |
| మరాట్వాడీలో | ౨౪.౨ | ౨౩.౭ |
| మతాల ననుసరించి చూస్తే | | |
| ముస్లిములలో | ౨౬.౪ | ౨౫.౯ |
| హిందువులలో | ౨౬.౦ | ౨౫.౮ |
| క్రిస్టియనులలో | ౨౫.౭ | ౨౩.౮ |
| జైయినులలో | ౨౬.౩ | ౨౬.౩ |
| అవవిజాతులలో | ౨౪.౦ | ౨౩.౦ |

దీన్నిబట్టి చూస్తే జీవితపరిమితి ముస్లిము పురుషులలోనూ, జైయిన స్త్రీలలోనూ యెక్కువగా కనబడుతున్నది.

నిజాం రాష్ట్రంలో అనేకమతా లున్నవి. అన్నిటిలోనూ హిందూమతం సంఖ్య పెద్దది కాని దినదినమూ యిది తరిగిపోతున్నది. పెరుగుతున్న మతాలలో ఇస్లాం మతమూ, క్రిస్టియనుమతమూ ప్రధాన మైనవి. వీటిలో కలిసిపోతూ వున్నవా రంతా హిందువులే. ఆహిందువులలోనూ కూడా ఇతరమతాలలో చేరేవారిలో ఆంధ్రు లెక్కువ. దీనికి కారణం ఆంధ్రులలో అగ్రజాతులలో కూడా ఆత్మప్రత్యయమూ, ఆత్మగౌరవమూ తక్కువగా వుండడమే. ఈస్థితి ఒక్క నిజామాంధ్రులలోనే కాను, మొత్తం ఆంధ్రజాతిలోనే వున్నది.

వేషంలో, భాషలో, మతంలో, చివరకి పిండిలో కూడా ఇతరుల ననుకరించేవారిలో ఆంధ్రులను ఎవరూ పోటీచెయ్యలేరు.

ఆంధ్రుల అన్యమతప్రవేశానికి బ్రిటిషిండియాలో వుండే కారణాలకంటే నిజాంరాష్ట్రంలో వుండే కారణాలు ఎక్కువా బల మైనవీ కూడానూ.

ఇది చూస్తే మనవారి అసందర్భస్థితి తెలుస్తుంది.

ఆరాష్ట్రంలో నగరాలలో జట్కావాళ్లలో చాలామంది తెనుగుపంచములు. పల్లెలనుంచి వచ్చే అగ్రజాతులవారు వారి బళ్లెక్కరు. మేము క్రిస్టియనుల మని చెప్పుకున్నా అట్లివాళ్లకు లాభం లేదు. అంచేత వారిలోచాలామంది తురకవేషం వేస్తారు. "మేము తురకలం" అని చెప్పుకుంటారు. ఈసందర్భం క్రమంగా వారిని అన్యమతప్రవేశానికి ప్రోత్సహిస్తున్నది.

ఇలాంటి విషయా లెన్నో వున్నవి. వచ్చే సంచికలో రెండో వ్యాసంలో మరికొన్ని వివరా లిస్తాను.